# ఖమ్మం ఎంపీగా

# బరాబర్ పోటీచేస్తా



- మూడోసారి మోడీ.. ఖమ్మంలో డా.జీవీతో జోడీ నా నినాదం
- దేశంకోసం ధర్మం కోసం సమిష్టిగా బీజేపీని గెలిపిద్దాం..
- ప్రజల కష్టాలు కండ్లారా చూశా..
- ఖమ్మంలో కార్పొరేట్‌కు దీటుగా విద్య, వైద్యం, యువతకు ఉపాధి కల్పన నా లక్ష్యం..
- రాష్ట్రంలో 200 టెలీ హెల్త్ సెంటర్‌లు ప్రారంభించిన ఘనత శ్రీరక్షదే..
- ఇరవై ఏండ్లుగా ఉమ్మడి జిల్లా ప్రజలకు వైద్యం అందించడం నా అదృష్టం
- కెరటం న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రముఖ వైద్యులు, బీజేపీ నేత డా.జీవీ..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

'ఖమ్మం ఎంపీగా బరాబర్ పోటీచేస్తా.. మూడోసారి మోడీ..ఖమ్మంలో డా.జీవీతో జోడీ నా నినాదం.. దేశంకోసం ధర్మం కోసం సమిష్టిగా బీజేపీని గెలిపిద్దాం..ప్రజల కష్టాలు కండ్లారా చూశా..ఖమ్మంలో కార్పొరేట్‌కు దీటుగా విద్య, వైద్యం, యువతకు ఉపాధి కల్పన నా లక్ష్యం.. రాష్ట్రంలో 200 టెలీ హెల్త్ సెంటర్‌లు ప్రారంభించిన ఘనత 'శ్రీరక్ష' హాస్పిటల్‌దే.. ఇరవై ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు వైద్యం అందించడం నా అదృష్టం..' అని ప్రముఖ వైద్యులు, బీజేపీ నేత, శ్రీరక్ష హాస్పిటల్స్ అధినేత డా.జీవీ(గోంగూర వెంకటేశ్వర్లు) స్పష్టం చేశారు. త్వరలోనే ఖమ్మం పార్లమెంటుకు జరుగనున్న ఎన్నికల్లో తాను బీజేపీ తరపున తప్పకుండా పోటీచేస్తానని డా.జీవీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానిక బీజేపీ నేతలను, రాష్ట్రస్థాయిలో ప్రజాసంఘాల బాధ్యులు ఆర్ కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ లాంటి వారిని అందరినీ కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు డా.జీవీ కెరటం న్యూస్ ప్రతినిధికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడిరచిన వివరాలు ఆయన మాటల్లోనే...

మిగతా తరువాయి పేజీలో..



# ఖమ్మం ఎంపీగా బరాబర్ పోటీచేస్తా..





ప్రజలు తనను ఆదరించాలని వేడుకున్నారు.

## లక్ష మంది యూత్ మద్దతుంది..బరాబర్ పోటీచేస్తా...

తను బీజేపీ తరపున పోటీచేసేందుకు ఇప్పటికే లక్షమంది యువత తనకు మద్దతు ఇచ్చేందుకు ఒక ప్రత్యేక క్యాంపెయిన్ శరవేగంగా కొనసాగుతోందని డా.జీవీ తెలిపారు.. గడిచిన ఇరవై ఏండ్లుగా ఉమ్మడి జిల్లా ప్రజలను హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితమైన కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువకే అందించి ప్రజల కష్టసుఖాలను దగ్గరుండి చూశానని అన్నారు. ప్రజా సేవ అనేది అన్ని రంగాల్లోనూ ఉంటుందని, ప్రజలకు సేవ చేసే అదృష్టం వైద్యులకు మరింతగా ఉంటుందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క మోడీ వల్లనే అవుతుందన్నారు. ఈ ప్రాంతప్రజల కష్టసుఖాలు తెలిసిన వాడిగా వారికి మరింత సేవ చెయ్యాలంటే ప్రత్యక్ష రాజకీయాల్లో రావడమే అసల్కైన మార్గమని భావించానని డా.జీవీ తెలిపారు.

## మూడోసారి మోడీ.. ఖమ్మంలో డా.జీవీతో జోడీ మా నినాదం...

భారతదేశం యావత్తూ మోడీ వైపే చూస్తోందని, దేశం కోసం, ధర్మం కోసం ప్రతీ ఒక్కరూ కంకణ బద్దుల్కై బీజేపీని గెలిపించేందుకు ఉత్సాహంగా ఉన్నారని డా. జీవీ తెలిపారు. ప్రధానిగా మోడీ పాలనలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో దేశంగా ఎదిగిందన్నారు. ఇది కేవలం మోడీ ఘనత అన్నారు. ఇండియా మరింతగా అభివృద్ధి చెందాలంటే మూడోసారి మోడీ అధికారంలోకి రావాలని అన్నారు. అందుకే ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి మోడీ, ఖమ్మంలో డా.జీవీతో జోడీ అనే నినాదంతో ముందుకెళుతున్నామని, ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. నేను స్థానికుడిని, నాకు ఇరవై ఏండ్లుగా ప్రజలతో దగ్గర సంబంధాలున్నాయి. వారి ఆరోగ్యం కోసం పనిచేస్తున్నా.. వారి ఆశీస్సులు నాకు తప్పకుండా ఉన్నాయనీ, అందుకే బరాబర్ ఖమ్మం ఎంపీగా బీజేపీ తరపున పోటీచేస్తానని డా.జీవీ జోస్యం చెప్పారు. తాను ఎంపీగా పోటీచేసి గెలిచిన తరువాత ఖమ్మం ఉమ్మడి జిల్లాను విద్య, వైద్యం పరంగా కార్పొరేట్‌కు దీటుగా రూపుదిద్దుతానని జీవీ హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి కల్పనకు గాను పరిశ్రమల స్థాపన చేసి వారిలో నైపుణ్యాభివృద్ధిని సాధిస్తానని తన మనసులోని మాటను తెలిపారు. ఖమ్మంను మరింతగా అభివృద్ధి చెందేలా తన శాయశక్తులా కృషిచేస్తానని డాక్టర్ తెలిపారు.



## 200టెలీ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత శ్రీరక్ష హాస్పిటల్‌దే..


ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు సుదూర ప్రాంతాలనుండి అనేక వ్యయ, ప్రయాసలతో ఖమ్మం హాస్పిటల్‌కు వచ్చి ఇబ్బందులు పడకుండా వారు ఉన్నచోటనుండే కార్పొరేట్ వైద్యం అందుకునేలా ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామనీ, అదే టెలీ హెల్త్ సెంటర్ అని అన్నారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో అత్యుత్తమ వైద్యుల బృందం ద్వారా 200 కేంద్రాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటి ఆరోగ్య సేవా కార్యక్రమం అన్నారు. రోగులు ఎక్కడి నుండి అయినా ఫోన్‌లో సంప్రదిస్తే వారిని వీడియో కాల్ ద్వారా పరిశీలించి వాట్సాప్ ద్వారా వారికి కావాల్సిన మందులు రాసిస్తామని తెలిపారు. ఇది మంచి స్పందనతో నడుస్తోందన్నారు. ప్రజల కష్టాలు కండ్లారా చూశానని, వారికి నాణ్యమైన వైద్యం తక్కువ ధరకే అందించాలన్న ఆశయంతో హైదరాబాద్‌కు దీటుగా అత్యుత్తమ సేవలతో కూడిన హాస్పిటల్‌ను నిర్మాణం చేశానని అన్నారు.

## లక్ష మంది యువత మద్దతు ఉంది..

తను ఖమ్మం ఎంపీగా బీజేపీ తరపున పోటీచేయాలని జిల్లాలో యువత కోరుకుంటోందని డా.జీవీ తెలిపారు. అందుకే మూడోసారి మోడీ, ఖమ్మంలో డా.జీవీతో జోడీ నినాదంతో లక్ష మంది యూత్ తనకు మద్దతిస్తున్నారని, అందుకోసం స్పెషల్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నామని డా. జీవీ తెలిపారు. 2014లో తాను బీజేపీలోకి చేరిన తరువాత వీహెచ్‌పీ అధ్యక్షునిగా పనిచేసి, శిశుమందిర్, సరస్వతి విద్యాలయం, రామకృష్ణ విద్యాలయం లాంటి కీలకమైన గ్రూప్‌కు ఖమ్మం, భద్రాద్రి జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నానని అన్నారు. రామకృష్ణ విద్యాలయం స్కూల్ ప్రెసిడెంట్‌గా ఉండి స్కూల్‌ను దయనీయ స్థితినుండి అద్భుతమైన రీతిలో అభివృద్ధి చేశామన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న వైద్యునిగా వారికి మరింత సేవ చెయ్యాలంటే ప్రత్యక్ష రాజకీయాల్లో రావాలని ముందడుగు వేస్తున్నానని అన్నారు.



కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
గురువారం 15, ఫిబ్రవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## కేంద్రంలో మూడోసారి

# బిజెపిదే అధికారం



- సమిష్టిగా పని చేద్దాం ఖమ్మంలో కాషాయ జెండాను గెలిపిద్దాం..
- బిజెపి ముఖ్య నేతల సమావేశంలో డాక్టర్ జి వి
- కమలం గూటికి చేరిన 150 మంది డా. జీవీ అభిమానులు
- మూడోసారి మోడీ, ఖమ్మంలో డా.జీవీతో జోడీ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమనీ, అందుకోసం భారతదేశం యావత్తూ మోడీ వైపే చూస్తోందని బీజేపీ నేత, ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు డా.గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ) అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రతీ ఒక్కరూ కంకణ బద్దుల్కె బీజేపీని గెలిపించేందుకు ఉత్సాహంగా ఉన్నారని డా. జీవీ తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మద్దతు దారులు, అభిమానులు, నూట యాబై మంది బుధవారం బీజేపీ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవీ మాట్లాడుతూప్రధానిగా మోడీ పాలనలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో దేశంగా ఎదిగిందన్నారు. ఇది కేవలం మిగతా 2లో..



## తాగునీటి సమస్యను

# నివారించాలి

5 లో

- కలెక్టర్ వి.పి. గౌతమ్



# స్మార్ట్ కిడ్జ్‌లో వేడుకగా వసంత పంచమి

4 లో



# ఘనంగా ముగిసిన రవాణా వారోత్సవాలు

3 లో

- డిటిఓ ఎండి గౌస్ పాషా

## కేంద్రంలో మూడోసారి

# బిజెపిదే అధికారం

(మొదటిపేజీ తరువాయి..)

మోడీ ఘనత అన్నారు. ఇండియా మరింతగా అభివృద్ధి చెందాలంటే మూడోసారి మోడీ అధికారంలోకి రావాలని అన్నారు. అందుకే ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి మోడీ, ఖమ్మంలో డా.జీవీతో జోడీ అనే నినాదంతో ముందుకెళుతున్నామని, ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో, ఒక లక్ష మంది యువత నా సమక్షంలో మోడీని మూడో సారి ప్రధానిని చేయడమే లక్ష్యంగా, మరియు ఖమ్మం జిల్లా లో కాషాయ జెండా ఎగుర వేయడానికి సిద్ధం గా వున్నారని తెలిపారు. ఖమ్మం లో బీజేపీ ఎంపీ టికెట్ ఎవరికీ ఇచ్చిన నేను, నా మద్దతు దారులు



పార్టీ విధేయంగా పని చేస్తామని, ఈరోజు పార్టీ లో చేరిన నా అభిమానులు ఈ మూడు నెలలు పార్టీ కోసం నిర్విరామంగా పని చేయాలని తెలిపారు. మన ముందు వున్న ఏకైక లక్ష్యం మూడో సారి మోడీ పాలన తీసుకురావడమే అని పార్టీ శ్రేణుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మూడో సారి మోడీ, ఖమ్మం లో డాక్టర్ జీవీ తో జోడి అనే పోస్టర్ ని ఆవిషరించారు. ఈ కార్యక్రమంలో , బీజేపీ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, వరంగల్ మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, సన్నే ఉదయ్ ప్రతాప్, పార్లమెంట్ ప్రభారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు దుద్దుకురి వెంకటేశ్వర్ రావు, తాంద్ర వినోద రావు జిల్లా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

- **సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు**



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ ను దెందుకూరు హమాలీ కార్మికులు జయప్రదం చేయాలని కరపత్రాన్ని ప్రచారం చేశారు... ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ :- హమాలీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సమస్యల నుంచి పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుంది కానీ వారి సంక్షేమానికి ఉపయోగపడటం లేదని విమర్శించారు... కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ గాని, ఇల్లు ఇళ్ల స్థలాలు ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ సంక్షేమ బోర్డును వెంటనే ఇవ్వాలని, విద్యా వైద్యం ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో మధిర టౌన్ కన్వీనర్ పడకంటి మురళి, రూరల్ మండల కన్వీనర్ వడ్రానపు మధు, హమాలీ కార్మికులు పోతురాజు, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లు వెంకటేశ్వర్లు పార్థీవ దేహానికి కాంగ్రేసు నేతల నివాళి



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: డిప్యూటి సీఎం మల్లు భట్టీ విక్రమార్కుడు సోదరుడు రిటైర్డ్ ఆయుష్ అదనపు డైరెక్టర్ డా. మల్లు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వైరా లో ఆయన పార్థీవ దేహానికి జిల్లా కాంగ్రేసు నాయకులు నివాళులర్పించారు.. ప్రముఖ కాంగ్రెస్ నేతలు శెట్టి రంగారావు, పసుపులేటి దేవెందర్ ,సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపి ,కొమ్మినేని రమేష్ , ధర్నా నాయక్ కంకనాల బాబు తదితరులు నివాళులర్పించారు ..డిప్యూటి సీఎం భట్టీ విక్రమార్క , ఢిల్లీ లో తెలంగాణ ప్రభూత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి , భట్టీ సతీమణి నందినిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గ్రామీణ ఉపాధిపై మోడీ ప్రభుత్వం కుట్ర

- **ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు**

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల ఉపాధి పై మోడీ ప్రభుత్వం కుట్టలు పన్నీ ఉపాధి లేకుండా చేస్తుందని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు విమర్శించారు. ఈ నెల 16న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కై ఏఐటీయూసీ నాయకులు బెజవాడ రవితో కలిసి మధిర మండల వ్యాప్తంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొద్దోగొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంట్లో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనేనన్నారు. ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని, కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారని,ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారన్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని, రూ.600/-లు రోజువారీ వేతనం ఇవ్వాలన్న డిమాండ్ను ఖాతరు చేయడం లేదన్నారు. దళితులు, రిజనులు, బలహీనవర్గాల ప్రజల కోసం 40 సంవత్సరాల నుండి కొనసాగుతున్న స్కీమ్లను బలోపేతం చేయడం లేదన్నారు. 2014లో స్వామినాధన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన



పంటకు ఎంఎస్పి (మినిమం సపోర్ట్ (ప్రైస్) చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదన్నారు.అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఎసి 2 ం 50% ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, 3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్ను పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ ఇండియా కాలంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న హక్కు చట్టాలను కూడా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ మార్చి వేశారన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టడం ఎంతవరకు సబబు మోడీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని చిత్తుగా ఓడించకపోతే నియంత పాలనకు దేశం అట్టడుగు స్థాయికి చేరే ప్రమాదం ఉందన్నారు. బిజెపి కార్మికకర్షిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు, గ్రామీణ భారత్ బంద్ కు ప్రజలందరూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి, ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు, మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో మోడీ దిష్టిబొమ్మ దహనం



కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి: ఢిల్లీలో మోడీ రైతు వ్యతిరేక విధానాలపై రైతులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉన్న రైతులపై మోడీ ప్రభుత్వం పోలీసులతోని రైతులపై లాఠీచార్జి చేయడం నిరసిస్తూ బుధవారం కొణిజర్లలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా నాయకులు స్వర్ణ రమేష్ తండు సోమయ్య ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు జిల్లా రైతు సంఘం నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు అన్నవర వెంకటేశ్వర్లు రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే కాసిం రైతు సంఘం జిల్లా నాయకులు తోటపల్లి సీతారాములు కొమ్మినేని వెంకయ్య తుప్పతి వెంకటేశ్వర్లు భాష గోగుల సోములు తదితరులు పాల్గొన్నారు.

## 16న బందు జయప్రదం చెయ్యాలని గోడపత్రికల అవస్కరణ




కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి: ఈనెల 16వ తారీకు జరిగే గ్రామీణ భారత బందును జయప్రదం చేయాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు బుధవారం కొణిజర్ల బందు గోడ పత్రికలు ఆవిష్కరించి విస్తృతంగా ప్రచారం నిర్మించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ రాష్ట్ర జిల్లా రైతు సంఘ నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు స్వర్ణ రమేష్ పాశం అప్పారావు ఎస్కే కాసిం చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ పరిపాలనలో కార్మికులు కర్షకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆరోపించారు ప్రధానమంత్రి మోడీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడని వారు పేర్కొన్నారు ప్రజలందరూ బందులో పాల్గొని బిజెపి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వామపక్ష రైతు సంఘం నాయకులు తండు సోమయ్య తో టపల్లి సీతారాములు కొమ్మినేని వెంకయ్య అన్నవర వెంకటేశ్వర్లు భాష తుప్ప తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రవాణా వారోత్సవాలు

- డిటిఓ ఎండి గౌస్ పాషా




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి: గత నెలరోజులుగా జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ వారి ఆదేశాలతో జిల్లాలో వివిధ రూపాల్లో నెలరోజుల పాటు ప్రజలకు ప్రయాణికులకు సందర్భంగా




హెల్మెట్ల గురించి, సీటు బెల్టు, ఓవర్ స్పీడ్, ఓవర్లోడు ల గురించి జీపు ద్వారా అవగాహన కల్పించి బుధవారం ముగింపు సందర్భంగా జిల్లా ప్రధాన కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అచ్చంట వరప్రసాద్, సీనియర్ ఏవోలు జాహిద్ అలీ ,సుధాకర్ అలాగే సీనియర్ అసిస్టెంట్ ,సంతోష్, రత్నరాజు నదీమ్ ,రెడ్డి కానిస్టేబుల్ సరిత హోంగార్డ్లు, అలీ ,అన్వర్, ప్రభాకర్ ,సెక్యూరిటీ, శ్రీనివాస్ అలాగే అన్ని కార్మిక సంఘం ఆటో, ట్రాక్టర్, లారీ ,కార్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు పాల్గొన్న వారందరికీ డిటిఓ ధన్యవాదాలు తెలియజేశారు.

# 16న బంద్‌కు సహకారం అందించండి

- నగరంలోని ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు బంద్ కు మద్దతు ఇవ్వాలి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి: బీజేపీ ప్రభుత్వ వినాశకర విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం దేశవ్యాప్తంగా సమ్మెతో పాటు బంద్ జరగబోతోంది అని, బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ కోరారు. బుధవారం రేవంతి సెంటర్ రిలయన్స్ మాల్ కు బంద్ నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోవ సారి %దీబ్రీ% అధికారంలోకి వస్తే దేశంలో ప్రజలు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అన్ని రంగాలను ప్రయివేటీకరణ చేసి ఆదానీ, అంబానీ కు దేశాన్ని అమ్ముతున్నారు అని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు అని, నిరుద్యోగం పెరిగి దేశంలో అసమానతలు పెరిగాయి అని ఆరోపించారు. పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు తగ్గాలంటే మోడీ దిగి పోవాలి అని తెలిపారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బందు కు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార రంగాలు వారు సహకారం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో మార్వాడీలు, రాజస్థానీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఖమ్మం నగరంలో వ్యాపారం చేస్తున్న చిన్న, పెద్ద వ్యాపారస్తులు బంద్ కు పూర్తి సహకారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, భద్రం, నారపోగు నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి పర్వదినం సందర్భంగా అక్షరాభ్యాసం



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి: వసంత పంచమి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని కరుణగిరి జ్ఞాన సరస్వతి టెంపుల్ లో అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో వేద పండితులు హాజరై జ్ఞాన సరస్వతి దేవి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించి వసంత పంచమి విశిష్టతను వివరించగా తల్లిదండ్రులు తమ చిన్నారులకు వేద పండితులచే అక్షరాభ్యాసం చేయించారు వసంత పంచమి నాడు చదువుల తల్లి సరస్వతి దేవి జయంతి అవడంతో సరస్వతి దేవి పుట్టినరోజు జరుపుకునే ఈ రోజును విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడానికి మంచి రోజుగా తల్లితండ్రులు భావిస్తుంటారు సరస్వతి దేవి అమ్మవారి దగ్గర అక్షరాభ్యాసం చేయించడం వల్ల పిల్లలు జ్ఞానవంతులవుతారని ఉన్నత విద్యావంతులవుతారని తల్లిదండ్రులు భావిస్తారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో వేడుకగా వసంత పంచమి

**ఖమ్మం, ఫిబ్రవరి 14, కెరటం న్యూస్:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలు సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు సరస్వతి పూజలో పాల్గొన్నారు. వేద పండితులు ప్రత్యేకంగా అమ్మవారికి సాంప్రదాయ సిద్ధంగా వేదమంత్రోచ్చారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో నివేదన సమర్పించిన అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని జరిపారు. పాఠశాల విద్యార్థులందరూ సరస్వతీ మాతకు మొక్కులు చెల్లించి తమకు విద్యాబుద్ధులతో అగ్ర భాగాన నిలిచేలా దీవెనలు ఇవ్వాలని ప్రార్థించారు. విద్యార్థులకు పాఠశాల



కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు పుస్తకాలు,

పెన్నులను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలగమనంలో వసంత పంచమికి ప్రత్యేక స్థానం ఉన్నదని ఈ పుణ్య తిధి రోజున విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం, సరస్వతీ పూజలు నిర్వహించడం తదితర దైవకార్యాలు శుభాలను కలుగజేస్తాయని తెలిపారు. విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలియజేయడం కోసం పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో 1 /59.1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి : ఏఎస్‌పి, ఏవిఎస్‌పి

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 14 దుమ్ముగూడెం :** ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ గిరిజనుల భూమికి రక్షణ చట్టాలైన1/59,1/70 చట్టాలను ప్రభుత్వం అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని ఏవిఎస్పి భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర డిమాండ్ చేశారు బుధవారం చర్ల మండలం కలి వేరు గ్రామంలో సంఘం నూతన కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సోందె మల్లు దొర మాట్లాడుతూ ఆదివాసుల ప్రాంతంలో ఆదివాసుల చట్టాలను చిన్నచూపు చూస్తూ అధికారులు కొంతమంది అక్రమార్కులకు తొొత్తులుగా మారి ఏజెన్సీ చట్టాలను ఆదివాసి హక్కులను కొల్లగొడుతున్నారని మండి పడ్డారు ఏజెన్సీ వాసులకు అమలు కావాల్సిన చట్టాలను వలస గిరిజనేతరులకు పట్టం గడుతున్నారని అలారోపించారు ఏజెన్సీ చట్టాల పై అవగాహన



లేని అధికారులను నియమించి కాలం గడిచేకొద్దీ ఉన్న కాస్తా ఆదివాసుల చట్టాలను అంతం చేస్తూ ఆదివాసుల కి అన్యాయము చేస్తున్నారని అవేదన వ్యక్తపరిచారు ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక దందా రోజు రోజుకు అధికారుల ప్రోత్సాహం తో కొందరు గిరిజనేతరులు ఈప్రాంతం పై పెత్తనం చలాయస్తు విచ్చల విడిగా పెట్రేగిపోతున్నారని ఆగడాలను అరికట్టడం లో ఆదివాసి నాయకుల పిర్యాధుల పై స్పందించి చర్యలు తీసుకోవడంలో డివిజన్ లో ఉన్న అన్ని మండలాల అధికారులు విపలమెచితున్నారని ఎద్దేవ చేసారు ఈ మధ్య కాలంలో నకిలి స్ టి సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాలు ప్రభుత్వ పథకాలు పొందుతూ నిజమైన ఆదివాసి గిరిజనులకు దక్కాల్సిన పలాలను కా జేచేస్తున్నారని అటువంటి వాటిని అరికట్టడంలో ఆదివాసి విద్యార్థి మేధావి వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు జి వో నెం 3 రద్దు అయిందని ఆదివాసి నిరుద్యోగులను అధికారులు పక్కదోవ పట్టిస్తూ జి వో నెం 3 ప్రకారం ఆదివాసి నిరుద్యోగులు దక్కకుండా అన్యాయము చేస్తున్నారని అన్నారు రానున్న రోజుల్లో ఆదివాసీల హక్కుల కోసం రిజర్వేషన్ల కోసం చట్టాల కోసం ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న దొంగల పై మలి దశ ఉద్యమం తప్పని సరి అని ఆదివాసి సమాజానికి పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో శ్యామల సురేష్ కిరణ్ రాజు నాగార్జున సాగర్ వేణు తదితరులు పాల్గొన్నారు

## చింతకాని ఎస్సైగా ఎస్.కె నాగుల్ మీరా

- బాధ్యతలు స్వీకరణ..
- మండలంలో శాంతి భద్రతలపరిరక్షణకు సహకరించాలి...




**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** బుధవారం చింతకాని ఇన్స్పెక్టర్ గా ఎస్.కె నాగుల్ మీరా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా అభినం దనల వెల్లువ చింతకాని ఎస్ఐగా విధుల్లో చేరిన ఎస్.కె నాగుల్ మీరా మండలం లోని పలు రాజకీయ పార్టీలకు చెందిన మండల గ్రామస్థాయి నాయకులు పరిచయం చేసుకొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె - గ్రామీణ బందును జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర కరపత్ర ప్రచారం నిర్వహించారు. స్థానిక హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో కారేపల్లి షాపులు ఆటో అడ్డాలు దగ్గరకు వెళ్లి కరపత్ర ప్రచారం నిర్వహించిన సందర్భంగా హమాలి యూనియన్ సిఐటియు మేస్త్రి ఆరెల్లి శ్రీరాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ మతోన్మాదా - కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని 44 చట్టాలను రద్దు చేశారని నాలుగు కోడ్ బిల్లులుగా తెచ్చారని వాటిని మార్చి 44 చట్టాలను పునరుద్ధరించాలని విమర్శించారు రైతులకు గుదిబండలకు మారిన నల్ల చట్టాలను రద్దు చేసినట్టే చేసి వాటిని అమలు చేస్తున్నారని రైతులకు గిట్టుబాటు ధర చట్టం తెస్తానని చెప్పి ఇంతవరకు తెలేదని, వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టం యొక్క బడ్జెట్ కేటాయింపులను సంవత్సరం సంవత్సరానికి తగ్గిస్తున్నారని వెంటనే నిధులు పెంచి వంద రోజులు పని 200 రోజులుగా మార్చి కనీస కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మికులకు కనీస వేతనాన్ని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి సమగ్రమైన చట్టాలు తీసుకొని రావాలని శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో అమాలి యూనియన్ కార్యదర్శి సారయ్య రాజు రాయుడు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 14 దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండల పరిది మారాయిగూడెం .కొత్తపల్లి గ్రామపంచాయితిలలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం పర్యటించారు ఈ సందర్భంగా మారాయిగూడెం గ్రామపంచాయితి పత్తిపాక గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 4 లక్షలరుపాయలతో నిర్మాణం చేపట్టనున్న గ్రావెల్ రహదారి నిర్మాణ పనికి మారాయిగూడెం గ్రామంలో సమ్మక్క సారక్క గుడి అభివృద్ధి కి రహదారి నిర్మాణ పనికి కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు, అనంతరం కొత్తపల్లి గ్రామంలో జీవిత బీమా సంస్థ వారు, దాతల ఆర్థికసాయం తో నిర్మించిన కమ్యూనిటి హాలును ప్రారంభించారు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాతలను అభినందించారు ఈకార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు,ఎంపీటీసీ పూసం ధర్మరాజు, మాజీ సర్పంచ్ రేసు వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు అప్పకా వీర్రాజు,నాయకులు ముర్రం వీరభద్రమ్,కల్లూరి ఆదినారాయణ, అప్పాక శ్రీను ,కారం వెంకటేశ్వరరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16వ తేదీన జరిగే గ్రామీణ భారత బంద్ కు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 14 దుమ్ముగూడెం :** ఫిబ్రవరి 16న కార్మిక సంఘాలు చేపట్టి న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బందుకు సిపిఎం పార్టీ




మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు వారం మూలకపాడు సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు రైతు సంఘాలు కార్మిక కర్షకుల ఐక్యత తో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు, దేశంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని అన్నారు,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు ఫరం చేయకుండా ఆపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం మోడీ వై పల్యాలపై షార్ట్ సీట్ ప్రకటిద్దాంమని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, వై శ్రీనివాస్, కాకా కృష్ణ, కొమరం చంటి, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను నివారించాలి:కలెక్టర్





**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మునిసిపల్, నీటిపారుదల శాఖల అధికారులతో త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. నాగార్జున సాగర్ పై సాగు, త్రాగునీటికి ఆధారపడి ఉన్నామని, నాగార్జున సాగర్ నుండి పాలేరుకు నీరు వస్తే సమస్యలు తీరుతాయని, ప్రస్తుతం కృష్ణా బేసిన్ లో నీరు లేదని, నీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. నీటి కొరత దృష్టిలో పెట్టుకొని ఈసారి యాసంగికి క్రాప్ హాలిడే ప్రకటించినట్లు ఆయన తెలిపారు. త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని, జాగ్రత్తలు తీసుకోకుంటే ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు లేరని, అధికారులే గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా ఉండడంతో బాధ్యత చాలా ఉందని ఆయన తెలిపారు. వచ్చే 3 నెలలు అత్యంత కీలకమైనవని పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పూర్తి బాధ్యత ఈ రెండు శాఖలపై ఉందన్నారు. ఏఇ లు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో ఉండాలని, డిఇ లు సంబంధిత మండలంలో ఉండాలని ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు నిత్యం ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో టచ్ లో ఉండాలన్నారు. లష్కర్ లను నీటి వనరుల వద్ద ఉంచాలన్నారు. రొటీన్ నిర్వహణ పంచాయతీల నుండి చేపట్టి, త్రాగునీటి సరఫరా లైన్లు లేనిచోట, ఇతర పెద్ద పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మిషన్ భగీరథ కవర్ కానిచోట, పైప్ లైన్ వేయాలా, ఏ విధంగా సమస్య పరిష్కరించాలో ఆలోచన చేయాలన్నారు. నీటి సరఫరా కు సబంధించి, చిన్న చిన్న మరమ్మత్తులు 15వ గ్రాంట్ కమీషన్ తో పూర్తి చేయాలని ఆయన అన్నారు. నీటి సరఫరా ఇబ్బందులు ఉన్నచోట ఓపెన్ వెల్, బోర్లు లీజుకు తీసుకునే చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రగతిలో ఉన్న నీటి ట్యా%శీ%కుల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి, సమయానికి అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ట్యా%శీ%కుల క్లోరినేషన్ ప్రక్రియ చేయాలన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలతో అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, నీటిపారుదల, త్రాగునీటి సరఫరా శాఖల ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టపడి చదవండి విజయాలు మీ సొంతం

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 14 దుమ్ముగూడెం :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విజయాలు మీ సొంతం అవుతాయని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు అన్నారు బుధవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన సందర్భంగా కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఆయన ఆశ్రమ పాఠశాలలు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు ఆశ్రమ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులు త్వరలో జరగనున్న పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు సీనియర్ ఉపాధ్యాయులు కారం సర్వేశ్ దొర, పిడి హరికృష్ణ, బట్టా ప్రసాద్, ప్రతాప్ సింగ్, గ్రామ పెద్దలు మూర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి



**దుమ్ముగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** కార్మికులు రైతుల హక్కుల కోసం ప్రజాస్వామ్యం రాజ్యాంగం పరిరక్షణ కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులకు ప్రజలకు సిఐటియు విజ్ఞప్తి చేసింది కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ చర్ల మండలంలో సిఐటియు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సందర్భంగా జరిగిన సభల్లో సిఐటియు మండల కమిటీ సభ్యులు శ్రీ గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు బాలాజీ కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు ఆధ్వర్యంలో ఆటో యూనియన్ కమిటీ కమిటీ సభ్యులు ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల్లో సమ్మె జయప్రదం కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు పాలెం నాగమణి ప్రాజెక్టు కార్యదర్శి ఎం విజయశీల ఆధ్వర్యంలో సిఐటియు సభ్యులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కరపత్రం ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎంపీడీవో గారికి ఎంపీఓ గారికి చర్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వారికి సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యులు దొడ్డి హరినాథ వర్మ సిఐటి నాయకులు కృపాలు పాండు కల్లూరి నరసింహారావు లక్ష్మి చిలకమ్మ కృష్ణవేణి శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.